నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

గురువారం 26 సెప్టెంబర్ 2024


# ధరణి పెండింగ్

## సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**గురుకుల పాఠశాల, తహసిల్దార్ కార్యాలయం, మోడల్ స్కూల్, కళాశాల, బుదేరా డిగ్రీ కళాశాల**

- మునిపల్లిలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన.
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ.
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్.



ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మునిపల్లి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మండలంలోని టీ.ఎస్. డెబ్ల్యూ . ఆర్ ఎస్ రెసిడెన్షియల్ పాఠశాలను, మోడల్ స్కూల్ కళాశాలను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్

వివరాలు 2లో

**సూర్య నేటి దినపత్రిక కథనానికి స్పందన**

## అక్రమ షెడ్ల నిర్మాణాలను

### కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్రిచ్ ఏరియా సర్వే నెంబర్ 81, 84 లలో అక్రమంగా ఓ పరిశ్రమలో నిర్మాణాలు చేపడుతున్న వార్తలను సూర్య నేటి దినపత్రికలో ప్రచురించిన నేపథ్యంలో అధికారులు బుధవారం స్పందించి చర్యలు చేపట్టారు. కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ పరిశ్రమలో పర్యటించి అక్రమ నిర్మాణ షెడ్లను కూల్చివేతలు చేశారు. ఈ సందర్భంగా అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశ్రమలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టకూడదని ఆదేశించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది నవీన్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలను...

## కొనియాడిన సిపి అనురాధ

**అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు వస్తుంది**

రిసెప్షన్ వర్టికల్లో ఉత్తమ సేవలు అందించినందుకు
బెస్ట్ సిటిజన్ సర్వీస్ (పౌర సేవలు అందించడంలో)
రాష్ట్రస్థాయిలో పదవ స్థానములో నిలిచిన మద్దూర్ ఏఎస్ఐ జగదీశ్వర్

రిసెప్షన్ వర్టికల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ సేవలు అందించి ఐదవ స్థానం పొందిన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ వర్టికల్ మహిళా కానిస్టేబుల్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రిసెప్షన్ వర్టీకల్లో ఉత్తమ పౌర సేవలు అందించిన బెస్ట్ సిటిజెన్ సర్వీస్ లో పదవ స్థానం పొందిన మద్దూర్ పోలిస్ స్టేషన్ ఏ ఎస్ ఐ జగదీశ్వర్ , ఐదవ స్థానం పొందిన త్రీ టౌన్ పోలీసు స్టేషన్ మహిళా కానిస్టేబుల్ కవితను డిజిపి జితేందర్ తన కార్యాలయంలో రివార్డు,ప్రశంసా పత్రం ఇచ్చి అభినందించినట్లు సిపి అనురాధ బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.

వివరాలు 2లో



# సమన్వయంతో...

## జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

: రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

- నిర్దిష్ట కాలపరిమితి లో పూర్తి చేయాలి.
- రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి.
- సన్న బియ్యాల వరికి 500 రూపాయల బోనస్.
- వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.
- మహిళలు లబ్ధి పొందేలా చూడాలి.
- గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టాలి.
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.
- ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలి.
- నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి.






సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలనీ రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాక శాఖా మంత్రి కొండ సురేఖ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం జరిగింది. వ్యవసాయ, మత్స్య, పౌరసరఫరాలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ, అటవీ, వైద్య మరియు ఆరోగ్య, సెట్విన్, విద్యా, విద్యుత్ తదితర శాఖలలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతి పై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు.

వివరాలు 2లో

# ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ధరణి పెండింగ్ ఫైల్ లను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ ల వద్ద ధరణి అప్లికేషన్లు పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా ఉన్నతాధికారులకు ధరణి సమస్యల పరిష్కారం కోసం అవసరమైన అన్ని ఫైల్స్ ను పంపాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో రికార్డుల గదిని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రిలో రోగుల పొందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు.వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమయపాలన పాటించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మోడల్ స్కూల్ ను కళాశాలను కలెక్టర్ పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.విద్యార్థులకు మోడల్ పాఠశాల కళాశాలలో నాణ్యమైన బోధన అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరంలోని టీ.ఎస్. డబ్ల్యూ . ఆర్.ఎస్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.కలెక్టర్ తనిఖీ కి వెళ్లిన సమయంలో అక్కడ విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి సిద్ధం కావడంతో మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించెందుకు ఆ విద్యార్థులతో కలిసి, వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులను వారి అభివృద్ధికి తగ్గట్లు చదువుతోపాటు క్రీడల్లో కూడా మేలుకువలు నేర్పాలని భవిష్యత్తుపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో కిచెన్ రూము,డైనింగ్ హాల్ లను పరిశీలించారు. గురుకుల పాఠశాలలో శానిటేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, పచ్చదనం పెంపొందించాలని సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆశ, వైద్య అధికారులు, పంచాయత్ రాజ్ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలను... కొనియాడిన సిపి అనురాధ

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంకు, 10వ ర్యాంకు, సాధించినందుకు గర్వంగా ఉందని ఆమె కొనియాడారు. విధినిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి ఏదో ఒక రోజు తప్పకుండా గుర్తింపు వస్తుందని తెలిపారు సీసీటీఎన్ఎస్ డాటాను ఏరోజుకారోజు అప్లోడ్ చేయాలని ఆ డాటా ద్వారానే జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులకు సిబ్బంది రాష్ట్రస్థాయిలో రివార్డులు అవార్డులు పొందే విధంగా విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.

## స్వచ్ఛతకు పెద్దపీట వేద్దాం : శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతహి సేవ 2024 కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. వాడ వాడలా స్వచ్ఛతపై శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి స్థానికులను భాగస్వాములను చేస్తున్నారు. బుధవారం 14వ వార్డులోని మహిళలకు తడి పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ వాహన సిబ్బందికి అందజేయాలని సూచించారు. స్వచ్ఛత కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సన్నాహక సమావేశం

**వచ్చే నెల 25 నుండి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి.**

**జిల్లా అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి. : వచ్చే నెల 25 నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.బుధవారం ఖరీఫ్ 2024 -25 సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో

రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ, పోలీస్ శాఖ రవాణా శాఖ, అధికారులతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో వరి సాగు 1,49,370 ఎకరాలలో వరి పంట సాగు చేసారని, 37342.50 టన్నులు దిగుబడి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు.ఖరీఫ్ సీజన్లో పండిన వరి ధాన్యం కొనుగోలు కోసం ఈనెల 25 నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. క్రాఫ్ బుకింగ్ వివరాలు వ్యవసాయ శాఖ అందించాలన్నారు. రైతులు తూర్పారబట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సూపర్ ఫైన్ రకానికి క్వింటాలుకు రూ .2320 రూపాయలు కామన్ వెరైటీ ధాన్యానికి రూ.2300 రూపాయలు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ 500 అదనంగా చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలను తేమశాతం కొలిచే యంత్రాలు ధాన్యం తూర్పారాబట్టే యంత్రాలు తార్పాలియన్ కాగితాలు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. రైతులకు నష్టం వాటిల్లకుండా అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు ధాన్యం సేకరణ ముగిసే వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో లారీలను సమకూర్చాలని రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు ధాన్యం ఎగుమతులు దిగుమతులు వెంట వెంటనే జరిగేలా అవసరమైన సంఖ్యలో మిల్లర్లు తోపాటు కొనుగోలు కేంద్రాల్లో కూడా హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం నిలువ చేసేందుకు సరిపడా గోదాములను ఇతర ప్రదేశాలను గుర్తించాలని అధికారులకు సూచించారు అకాల వర్షాలకు దాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలన్నారు. నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యం తూర్పారబట్టి రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ధాన్యం సేకరణలో ఉత్పన్నమయ్యే సమస్యలను అధికారులు వెంట వెంటనే పరిష్కరించాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వెంటనే మిరులకు తరలించేలా చూడాలన్నారు జిల్లా యంత్రాంగం తరఫున రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్లు సమన్వయంతో పని చేస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సజవుగా సాగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డి ఎం సివిల్ సప్లై కొండలరావు, డి.ఎస్.పి సత్తయ్య, రవాణా శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, తూనికలు కొలతల అధికారులు శాఖల అధికారులు పాల్గొన్నారు

## జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం : అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**రెవెన్యూ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి బీ రానున్న రెండు రోజులు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం సాయంత్రం జిల్లాలోని రెవెన్యూ, మున్సిపల్ పంచాయతీ రాజ్ అధికారులు ఎంపీడీవోలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా ఆకస్మికంగా వార్త వరద వచ్చే అవకాశం ఉన్న వాగులు కాలువల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు ముఖ్యంగా నారాయణఖేడ్ , జహీరాబాద్, ఝరాసంఘం, రాయికోడ్ ప్రాంతాలలో వాగులు వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా మండలాల తహసిల్దారులు అప్రమత్తంగా ఉండాలని,మీ గ్రామాలలో వర్షాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. చెరువులు కుంటలు నిండి అలుగులు పారే అవకాశం ఉన్నందున నూతన ప్రాంతాల ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఆర్ డి ఓ లు తాసిల్దారులు మున్సిపల్ అధికారులు ఎంపీడీవోలు వర్షా లు తగ్గుముఖం పట్టే వరకు అప్రమత్తతో ఉండాలని సూచించారు.

# సమన్వయంతో... జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి :

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఈ సమీక్ష సమావేశంలో వివిధ పథకాల ఇంప్లిమెంటేషన్ నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఆధారిత ఈ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వం సన్నబియ్యాల వరికి 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు నెల రోజులలో అన్ని సౌకర్యాలతో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అర్హత ఉన్న వారందరికీ 500 రూపాయల సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ అందేలా పౌరసరఫరాల అధికారులు సీరియస్ గా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహిళాశక్తి కార్యక్రమంలో ద్వారా నిర్దేశించిన 14 రకాల యూనిట్ల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు హితోదికంగా లబ్ది పొందేలా అమలు చేయాలని అన్నారు. సర్పంచులు లేనందున గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు అధిక చొరవ తీసుకొని గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టాలని అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లను గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో చేయాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో ఇప్పుడు ఉన్న డయాలసిస్ బెడ్స్ ను అవసరమైనంత మేరగా పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని అన్నారు. సెట్విన్ ద్వారా యువతకు మహిళలకు అధికంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రయోజనాలను చేకూర్చే ఫ్యామిలీ కార్డులను లబ్ధిదారులకు అందించనుందని తెలిపారు. ఆరుగ్యారంటీలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం శిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ స్థాయిలో సాధ్యమయ్యే పనులను వెంటనే జిల్లాల్లో చేపట్టి పూర్తి చేయాలని, ఈ సమావేశంలో చర్చించిన మిగతా పనుల ప్రతిపాదనలు తనకు అందజేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ప్రజలను ఇబ్బందులను తొలగించాలని, జిల్లాలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను క్వాలిటీతో నిర్మించాలని, ప్రజల మెప్పుపొందేలా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు,కొత్త ప్రభాకర్ రెడ్డి,పల్లా రాజేశ్వర్ రెడ్డి,డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్,డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి,మున్సిపల్ చైర్మన్లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణతో త్వరితగతిన సమస్యల పరిష్కారం

**గ్రామ మంచినీటి సహాయకుల 4 రోజుల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో మిషన్ భగీరథ ఎస్సీ ఎన్ రఘువీర్**



పటాన్ చెరు మేజర్ న్యూస్ బీ గ్రామ మంచినీటి సహాయకులకు గ్రామాలలో పరితగతిన సమస్యలు పరిష్కారం అవుతాయని మిషన్ భగీరథ ఎస్సీ ఎన్ రఘువీర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన గ్రామ మంచినీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మిషన్ భగీరథ ఎస్సి రఘువీర్ మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చిన్న చిన్న సమస్యలు తలెత్తిన ప్పుడు మంచినీటి సహాయకులే మరమ్మత్తులు చేసుకునే విధంగా ఈ శిక్షణ ఎంతో తోడ్పడుతున్నట్లు చెప్పారు. నాలుగు రోజులపాటు ఇచ్చే ఈ శిక్షణ తరగతుల మొదటి రోజు హ్యాండ్ పంప్స్ రెండవ రోజు వాటర్ క్వాలిటీ, మూడవరోజు పైప్లైన్ డీకేజీ అరికట్టడం, నాలుగో రోజు వాటర్ పంప్ సెట్ లపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పటాన్ చెరు నియోజకవర్గంలో చిన్న గ్రామా పంచాయితీ లో ఒక్కరు, పెద్ద గ్రామా పంచాయతీలో ముగ్గురు చొప్పున 615 మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ శిక్షణ తరగతుల వల్ల చిన్నచిన్న మరమ్మత్తులు చేసుకోవటం, నీటి నాణ్యత, కరెంటు ఓల్టేజీ, సమస్యలు పరిష్కారం అవడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి సరఫరా చేయటానికి వీలు పడుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ షేక్ పాషా, డిఈలు శ్రీనివాస్, సుచరిత, ఎంపీడీవో యాదగిరి, ఎంపీ ఓ హరి శంకర్ గౌడ్ గ్రామ మంచినీటి సరఫరా సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కౌల్చారం మండల విద్యాధికారిగా సత్యనారాయణరావు



ప్రధానోపాధ్యాయులు మండల వనరుల సిబ్బంది ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

కౌల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కౌల్చారం మండలానికి .రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు నేడు కౌల్చారం మండల విద్యాధికారిగా అంసాన్పల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అయినటువంటి పి. సత్యనారాయణ రావు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించేటువంటి సత్యనారాయణ కి వేద మంత్రాలచే వైద్య శ్రీనివాస రావు శర్మ ఆశీర్వదించగా మండల సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, సాయి కుమార్, రాములు, శ్రీనివాస్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.అదేవిధంగా మండలంలోని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీధర్ తో పాటు, అంసాన్పల్లి పాఠశాల సిబ్బంది, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్

# తూప్రాన్ ఏడవ అంగన్వాడి సెంటర్ పోషక ఆహారాలపై అవగాహన



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని ఏడవ అంగన్వాడీ సెంటర్లో బుధవారం సూపర్వైజర్ ఆధ్వర్యంలో పిల్లలకు పోషక ఆహారాలపై అవగాహన తో పాటు పిల్లల ఎదుగుదల గురించి బరువు, పొడవు, సంవత్సరం లోపు పిల్లలకు 9 కేజీల నుంచి 10 కేజీల వరకు ఉండాలని తక్కువ ఉన్న పిల్లలకు పోషకాహారం తినిపించి పిల్లలను ఆరోగ్యవంతులుగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పని ఉందని ఆమె పేర్కొన్నారు, అలాగే గర్భిణులు కూడా బలమైన పోషకాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ బలంగా పుడతారని తల్లి ఆరోగ్యంగా ఉంటే బిడ్డ కూడా ఆరోగ్యవంతంగా ఉంటారని గర్భిణులకు సూచించారు, ఈ కార్యక్రమంలో టీచర్ ఇందిరా, గర్భిణీలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# నిజాంపేట ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన యాదగిరి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల నూతన ఎంఈఓ గా యాదగిరి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఎంఈఓ గా నియమించినందుకు జిల్లా విద్యాధికారి రాధాకిషన్ కు నాతోటి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ : మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాలలో పలు రికార్డులను పరిశీలించామన్నారు. దుకాణాలలో వివిధ కంపెనీలకు చెందిన పురుగుల మందుల నమోనా సేకరించి పరీక్ష కొరకై పెస్టిసైడ్ ల్యాబ్ హైదరాబాద్ కు పంపించడం జరుగుతుందన్నారు.

# బడుల బలోపేతానికి కృషి

**నూతన ఎంఈఓ ధనుంజయ్ గౌడ్**



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని బడులను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని నూతన మండల విద్య అధికారి ధనుంజయ్ గౌడ్ అన్నారు. బుదవారం మండల విద్యాధికారి గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖను మరింత మెరుగు పరచడానికి మండలాల్లో సీనియర్ ప్రధానోపాధ్యాయులకు పూర్తి స్థాయి ఎంఈఓగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది అన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు మండల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిచ్చయ్య, రాజేశ్వర రావు, శ్రీనివాస్ రావు, అర్జున్, కృష్ణ, స్వప్న, వీరప్ప, సీఆర్పి వేణుమాధవ్ తదితరుల పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య పరిక్షలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట,మండల కేంద్రంతో పాటు చల్మెడ,నస్కల్,కల్వకుంట, గ్రామాలలో బుధవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలోని హెల్త్ సబ్ సెంటర్ లలో గ్రామ పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు సబ్బులు, గ్లౌజులు,నూనె, సరుకులను అందించామని ఎంపీడీవో రాజిరెడ్డి, ధర్మారం పి హెచ్ సి డాక్టర్ హరిప్రియ,అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రవీణ్,పంచాయతీ కార్యదర్శులు,వెంకట నరసింహారెడ్డి,ప్రశాంత్ గౌడ్, నర్సింలు, ఏఎన్ఎం అనురాధ,ఆశ వర్కర్లు బాలమణి లక్ష్మి, పాల్గొన్నారు.

# అప్పు తీర్చలేక ఆత్మహత్య



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: అప్పు తీర్చలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకుని తనువు చాలించాడు. అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్ స్టేషన్ పరిధిలోని చేవెళ్ల గ్రామానికి చెందిన చెన్న శివకుమార్ (30) సంగారెడ్డి లోని శ్రీరామ్ చిట్స్ కంపెనీలో అకౌంటెంట్ గా పనిచేసేవారు. కుటుంబ అవసరాల కోసం అదే సంస్థలో అప్పు తీసుకున్నాడు. ఈనెల 23న సంగారెడ్డి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. గ్రామ సమీపంలోని చెక్ డ్యంలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు మృతుని సోదరుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



రాయికోడ్, నూతన విద్యాధికారికి జి అంజయ్యకు స్వీట్ తినిపించిన పలువురు మండల నాయకులు మరియు ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు

**రాయికోడ్, మేజర్ న్యూస్:**

## మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నిజాంపేట్ సూర్యా మేజర్ న్యూస్ : నారాయణఖేల్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల పరిధిలోని మునిగే పల్లి గ్రామంలో నిర్వహించినటువంటి మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మా ఈ ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తోంది మహాలక్ష్మి పథకం కింద 500 కే గ్యాస్ సిలిండర్ మరియు ఆడబిడ్డలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించింది మరియు గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఒక్క పేదవానికి 200 యూనిట్ల విద్యుత్ ఇస్తుంది మా ప్రభుత్వం ప్రతి రైతుకి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది ఏదో కొంత చిన్న చిన్న సమస్యల వల్ల కొంతమంది రైతులు రుణమాఫీ జరగలేదు రుణమాఫీకి అర్హులైన రైతులందరికీ కూడా రుణమాఫీ తప్పకుండా మా ప్రభుత్వం చేస్తుంది అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ రమేష్ బాబు ఎంపీవో శ్రీనివాస్ ఎమ్మార్వో నాగ జ్యోతి మండల నాయకులు మన్నే కృష్ణ గోలి రాములు మాజీ ఎంపీటీసీ లు రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్ రాధాకిషన్ జింకల వెంకటేష్ శ్రీకాంత్ తోఫీక్ మిస్కిన్ రమేష్ సంగమేష్ గంగాధర్ రూప మాజీ ఉపసర్పంచ్ తదితర గ్రామ ప్రజలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తా...



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సుభాన్ రెడ్డి చెప్పారు. బుధవారం కళాశాల విద్యార్థులకు పదివేల రూపాయల విలువ చేసే పరీక్ష ఆన్సర్ బుక్కులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పేద విద్యార్థులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలని ఆయన తెలిపారు. కళాశాలలో అనుభవం గల అధ్యాపకులు ఉన్నారని గుర్తు చేశారు. ప్రశాంత వాతావరణంలో కళాశాల ఉందని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి రావాలన్నారు. అనంతరం సుభాన్ రెడ్డిని కళాశాల అధ్యాపక బృందం శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి వైస్ ప్రిన్సిపాల్ గూడూరి మల్లేశం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలగౌడ్, అధ్యాపకులు బాల ప్రకాష్, శ్రీనివాస్, ఆంజనేయులు, బాబురావు, అశోక్ గౌడ్, సురేందర్ రెడ్డి, యాదగిరి, మస్తాన్, సురేష్ గౌడ్, శ్రీశైలం, శ్రీదేవి, మంగ, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సి హాస్పిటల్‌నీ తనిఖీ చేసిన ఎమ్మెల్యే





నిజాంపేట్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ గ్రామంలో పీహెచ్ సి హాస్పిటల్ ను బుధవారం తనిఖీ చేసి హాస్పిటల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందుతున్నాయి లెవా ప్రభుత్వం తరుపున వైద్య సౌకర్యాల అందుతున్న తీరు పేషంట్లను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మా ఈ ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవానికి ఉచిత వైద్యం అందాలని ప్రభుత్వ దెయ్యం అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల పి హెచ్ సి డాక్టర్ రాజేశ్వర్ స్టాఫ్ మండల నాయకులు మన్నే కృష్ణ గోలి రాములు మాజీ ఎంపీటీసీ లు రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్ రాధాకిషన్ వెంకటేష్ శ్రీకాంత్ గ్రామ ప్రజలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిన్నారం మండల ఎంఈఓగా కుమారస్వామి బాధ్యతలు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల ఎంఈఓ గా చెట్ల పోతారం ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం మండల నోడల్ అధికారి కుమారస్వామి బుధవారం విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, సిఆర్పిలు నూతన ఎంఈఓ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా, కోఆర్డినేటర్ శైలజ, సిఆర్పిలు భాస్కర్, రజిత, వేణు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ప్రమాదవశాత్తు తిరుమలాపూర్ చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.. పెద్ద శంకరంపేట ఏఎస్ఐ సునీత.. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పెద్ద శంకరంపేటకు చెందిన అవుసుల శ్రీనివాస్ చారి (58) మంగళవారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లాడన్నారు.. శ్రీనివాస్ చారి టైలరింగ్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు అన్నారు.. అతనికి భార్య ఇద్దరు కుమారులు. కుమార్తె ఉందన్నారు.. బుధవారం ఉదయం అతని మృతదేహం తిరుమలాపూర్ చెరువులో తేలియాడడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు. పోలీసులకు సమాచారం అందించారన్నారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.. మృతుడి కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు..

## గుమ్మడిదల ఎంఈఓగా రాంబాబు



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండల విద్యాధికారిగా రాంబాబును నియమిస్తూ విద్యాశాఖ అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని బొంతపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెచ్ఎంగా పనిచేస్తున్న రాంబాబు ప్రస్తుతం మండల నోడల్ అధికారిగా పని చేస్తున్నారు. తాజాగా ఎంఈఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ప్రతి ఒక్కరి సహకారంతో కృషి చేస్తానని ఆయన తెలిపారు.కాగా ఎంఈఓ గా నియమితులైన రాంబాబును పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జయలక్ష్మి నగర్ ఫోర్త్ వెస్ట్ అధ్యక్షునిగా వి. రాములు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మి నగర్ ఫోర్త్ ఫేస్ నూతన అధ్యక్షునిగా వి రాముని ఎన్నుకోవడం ప్రధాన కార్యదర్శి బండి వినయ్ జాయింట్ సెక్రెటర మల్లయ్య రాజ్ కుమార్ గౌడ్ కోశాధికారి నరేందర్ కాలనీ అభివృద్ధి కొరకు పాటుపడతానని కాలనీ అందరం కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు

## రాయికోడ్ మండల విద్యాధికారికాగా జి. అంజయ్య బాధ్యతలు స్వీకరణ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల విద్యాధికారిగా జి అంజయ్య బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మండల వనరుల కేంద్ర సిబ్బంది నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన జి అంజయ్యకు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపేశారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా తూప్రాన్ నలంద జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు

## నలందా విద్య సంస్థల అధినేత డాక్టర్ పివి రమణ






తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక తో విజయం సాధించాలని నలందా విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి.వి రమణ పిలుపు నిచ్చారు. బుధవారం తూప్రాన్ నలంద జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పివి రమణ మాట్లాడుతూ తమ నలందా కళాశాలలో నూతనంగా మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల లో మనోధైర్యం తోపాటు అదనంగా విజ్ఞానాన్ని పెంచే దిశగా విద్యా పరంగా, సామాజికంగా, మానసికంగా ఎదిగే విధంగా రూపొందించిన ఈ ఫ్రెషర్స్ డే వేడుకలు స్ఫూర్తి కలిగించి దోహదపడుతుందని అన్నారు. అంతే కాకుండా విద్యార్థుల్లో సమగ్ర పరివర్తన లో విజయం సాధించడానికి సైతం ఈ ఫ్రెషర్స్ డే ఎంతో మేలు చేస్తాయని అన్నారు. తూప్రాన్ లోని నలందా కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కొత్తగా వచ్చిన వారిని ఆహ్వానించారు. అనంతరం ర్యాంప్ వాక్ నిర్వహించారు. డీజే చప్పుళ్లకు, సినిమా పాటలకు నృత్యాలు ఫ్రెషర్స్ డే హంగామా చేస్తూ ఆకట్టుకున్నారు. నలంద జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు, బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా జూనియర్ కళాశాల నెలకొల్పి కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తూ, ఇతర కళాశాలలకు దీటుగా ర్యాంకులను సాధిస్తున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు. లాభాపేక్ష లేకుండా ఉన్నత చదువునందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.వి రమణ, కరస్పాండెంట్ పి.వి రవి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్మీడియట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, ప్రసాద్, నరేష్, తెలుగు శ్రీనివాస్, ఎకనామిక్స్ శ్రీనివాస్, సత్యం, శ్రీకాంత్ గౌడ్, ప్రశాంతి, ఐక్షిత, నందిని, కవిత, శ్రీలేఖ, నరేష్ తోపాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సంగారెడ్డి నందు అవగాహనా సదస్సు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి. బీ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం బుధవారం నాడు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సంగారెడ్డి నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సంగారెడ్డి నందు తనిఖీ చేశారు. పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని హెచ్చరించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యా యులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ , ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సంగారెడ్డి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిఏఆర్ హెడ్ క్వార్టర్‌లో పోలీసు డ్యూటీ మీట్

- చట్టాల అమలు, అంతర్గత భద్రత.
- నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం.
- దర్యాప్తు చేయడం.
- శాస్త్రీయ సహాయాలతో సామర్థ్యాలను మెరుగు పరచుకోవడం.







సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతుందనీ సిపి అనురాధ అన్నారు.దానిలో భాగంగా డిజిపి ఆదేశాల మేరకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో పోలీస్ అధికారులకు , సిబ్బందికి పోలీస్ డ్యూటీ మీట్ ఏఆర్ అడిషనల్ డీసీపీ రాంచంద్రావు ఆధ్వర్యంలో బుధవారం రోజున నిర్వహించడం జరిగింది. అధికారులకు , సిబ్బంది కి సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫారెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ , యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఈ డ్యూటీ మీట్లో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 4 న రాజన్న సిరిసిల్ల జోన్ స్థాయి పోలీస్ డ్యూటీకి ఎంపిక కావడం జరుగుతుందని సిపి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎంపికైన వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్ కీ ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు. ఈ పోలీసు డ్యూటీ మీట్ వలన చట్ట అమలు, అంతర్గత భద్రత నైపుణ్యంను పెంపొందించడానికి, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం మరియు దర్యాప్తు చేయడం కోసం పోలీసు అధికారులలో, సిబ్బంది ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. డ్యూటీ మీట్ లో పాల్గొనేవారు ఒకరి నుండి మరొకరు అనుభవాలు పొందుతారని అన్నారు.వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు ఉపయోగపడుతుంది అన్నారు. పరిశోధన, పోలీస్ ఫోటోగ్రఫీ, కంప్యూటర్ అవేర్నెస్, స్పెషల్ కెనైన్ యూనిట్ పోటీలు, విధ్వంస నిరోధక తనిఖీలు మరియు పోలీస్ వీడియోగ్రఫీకి శాస్త్రీయ సహాయాలు, పోలీసు డ్యూటీ మీట్ చట్టాన్ని అమలు చేసే సిబ్బందికి వారి సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు ఉత్తమ పద్ధతులను నేర్చు కోవడానికి ఒక వేదికగా పనిచేస్తుంది అన్నారు.

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులు సిబ్బంది జోన్ స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి సిద్దిపేట కమిషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ రాంచంద్రావు రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఆర్ఎస్ఐలు రోహిత్, వెంకట్ రమణ, రంజిత్, అంజయ్య, మరియు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీమ్ , డాగ్స్ స్క్వాడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 19వార్డు సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ లోని 19వ వార్డు పోచమ్మ బస్తీలో సమస్యలు నెలకొన్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహను మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ నగరంలోని గాంధీభవన్లో కలిసి విన్నవించారు.ఈ మేరకు రోడ్లు, మిషన్ భగీరథ తదితర సమస్యలపై మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ మున్సిపల్ కమిషనర్ కు వార్డు సమస్యలను పరిష్కరించాలని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ఇమ్రాన్ తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్తూపం ధ్వంసం అవుతున్న పట్టించుకోరా?



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం మాదారం గ్రామంలోని అమరవీరుల స్థూపం ధ్వంసం అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపించారు. బుధవారం అమరవీరుల స్థూపాన్ని నాయకులు పరిశీలించారు. కాగా ఇటీవల గ్రామ సమీపంలో క్వారీ, కంకర క్రషర్ల బ్లాస్టింగ్ ల ధాటికి అమరవీరుల స్తూపం ధ్వంసమైందని తెలిపారు. దీనిపై ఎస్పీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎవరు స్పందించలేదని పేర్కొన్నారు. మైనింగ్ శాఖ అధికారులు కూడా గ్రామంలో ఇప్పటి వరకు పర్యటించలేదని ఆరోపించారు. అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కార్యక్రమంలో సురేందర్ గౌడ్, విద్యార్థి నాయకుడు విజయ్ కుమార్, నాయకులు గణేష్, స్థానికులు పాల్గొన్నారు.

# జ్వరాలతో గర్భిణులు అప్రమత్తంగా ఉండాలి

- సొంత వైద్యం అస్సలు వద్దు.. దాంతో ముప్పు
- ప్లేట్లెట్లు పడిపోతే హెమరేజ్ వచ్చే ప్రమాదం
- కామినేని ఆస్పత్రి గైనకాలజీ వైద్యుల సూచన




హైదరాబాద్, మేజర్ న్యూస్: వర్షాలు ఎక్కువగా పడుతుండడం, ఎక్కడపడితే అక్కడ నీళ్లు నిల్వ ఉండడంతో అనేక రకాల జ్వరాలు వ్యాపిస్తున్నాయని, వీటి విషయంలో గర్భిణులు మరింత అప్రమత్తంగా ఉండాలని నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి కన్సల్టెంట్, ఆబ్స్టెట్రిక్స్, గైనకాలజీ డాక్టర్ బి. మేనక సూచించారు. డాక్టర్ అర్చనా దినేష్ బిడ్ల, డాక్టర్ ఎ. ప్రసన్నలత, డాక్టర్ వాసవి లతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం నగరంలో డెంగ్యూ, చికన్ గున్యా, వైరల్ జ్వరాలు చాలా తీవ్రంగా ఉన్నాయి. వీటివల్ల సాధారణ ప్రజలతో పాటు గర్భిణులకు ఇంకా ఎక్కువ ఇబ్బందులు వస్తున్నాయి. ప్లేట్ లెట్లు తగ్గడం, కీళ్ల నొప్పులు, లంగ్ ఇన్ఫెక్షన్ వల్ల ఆయాసం రావడం, రక్తం గడ్డకట్టకుండా హెమరేజ్ ఏర్పడి షాక్లోకి వెళ్లి, చివరకు ఐసీయూలో చేరాల్సి వస్తోంది. చాలామందిలో ఆక్సిజన్ శాచ్యురేషన్ కూడా పడిపోతోంది. చికున్ గున్యాతో మోకాళ్ల నొప్పులు, నడవలేకపోవడం, రాషెస్ ఉంటున్నాయి. మలేరియా కూడా ఎక్కువగానే ఉంది. గర్భం దాల్చిన మొదటి మూడు నెలల్లో అయినా, ఐదో నెలలో ఉన్నా, లేదా ప్రసవానికి కొద్ది ముందుగా అయినా ఇలాంటి జ్వరాలు వస్తే..వెంటనే గైనకాలజిస్టును, ఇంటర్నల్ మెడిసిన్ నిపుణులు లేదా ఫిజిషియన్ను సంప్రదించాలి. వారు సూచించిన మందులు మాత్రమే వాడాలి తప్ప సొంతంగా మందులు అస్సలు వేసుకోకూడదు. కొంతమంది తెలిసి, తెలియక ఒళ్లు నొప్పులు తగ్గుతాయని ఎసి క్లోఫినాక్ లాంటి నొప్పి నివారణ మందులు వాడడం వల్ల వారిలో ప్లేట్లెట్లు పడిపోయి కండిషన్ సీరియస్ అవుతోంది. ఏ సమస్య వచ్చినా గర్భిణులు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి, వాళ్ల సలహా మేరకు మాత్రమే పారాసిటమాల్ లేదా యాంటీబయాటిక్స్ వాడాలి. సమస్య తీవ్రం అయిన తర్వాత అప్పుడు తీరిగ్గా ఆస్పత్రికి వస్తే.. తప్పనిసరిగా ఆస్పత్రిలో లేదా ఐసీయూలో చేరాల్సి వస్తుంది. తల్లీబిడ్డలకు ఇద్దరికీ సమస్య అవుతుంది. కొందరిలో అబార్షన్లు అయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. నివారణ ముఖ్యం: జ్వరాలు రాకుండా ఉండాలంటే పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి, నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. చేతులకు నూనె రాసుకోవడం, చేతులు, కాళ్లు పూర్తిగా కవర్ అయ్యే దుస్తులు వేసుకోవడం ముఖ్యం. దోమతెరలు ఉపయోగించాలి. ఇలాంటి ముందు జాగ్రత్తలు ముఖ్యం. ఎక్కువగా ద్రవాహారాలు తీసుకోవాలి. డీహైడ్రేషన్ ఉంటే నొప్పులు త్వరగా తగ్గవు. జాగ్రత్తలు తీసుకుంటే ప్రసవం సులభంగా అవుతుంది. సొంత మందులు వాడితే లేనిపోని సమస్యలు ఎదురవుతాయి. మొదటి మూడు నెలల్లో జ్వరాలు తీవ్రంగా వస్తే గర్భస్థ శిశువులకు కూడా సమస్యలు వస్తాయి, మరీ ఎక్కువైతే కడుపులో బిడ్డకు, తల్లికి ఇద్దరికి ప్రాణాపాయ పరిస్థితి రావచ్చు. అందువల్ల గర్భం దాల్చినవారు ప్రస్తుత సీజన్లో చాలా అప్రమత్తంగా ఉండాలి. ఏ చిన్న సమస్య వచ్చినా వైద్యులను సంప్రదించకుండా సొంత వైద్యంతో మందులు మాత్రం వాడకూడదు అని కామినేని ఆస్పత్రి వైద్యనిపుణులు వివరించారు.

## 27న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ ఘన సన్మానానికి తరలి రండి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ విజ్ఞప్తి.




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 6 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో ఈనెల 27న ఉద్యమకారులకు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, ఇతర నేతలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, విమలక్క, దిలీప్ కుమార్, వెన్నెల గద్దర్, తీన్మార్ మల్లన్న, సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పాల్గొనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలని కోరారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు అశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సన్మాన గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కొంతం వీరస్వామి ,బి ఇంద్ర కుమార్, జనిగ విష్ణువర్ధన్, కోశాధికారి కె నరేందర్ గౌడ్ ,కొంతం యాదిరెడ్డి, శ్యామల, జానకి రెడ్డి, దయానంద్, సురేందర్ యాదవ్, అనంతలక్ష్మి, వి పోచయ్య, రాంబాబు ముదిరాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలిలో ఏడుగురికి కారుణ్య నియామకం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలిలో ఏడుగురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగానే మరణించిన ఏడుగురి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు.. వారి వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి ఈ నియామక పత్రాలను బుధవారం వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ.. కష్టపడి పని చేసి బోర్డుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

## ఇండోర్‌లో మేయర్,కార్పొరేటర్ల బృందం పర్యటన





మౌలాలి, మేజర్ న్యూస్: కార్పొరేటర్ల స్టడీ టూర్ లో భాగంగా బుధవారం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి తో కలిసి ఇండోర్ లో పర్యటించారు. ఇండోర్ లలో పర్యటనకు వెళ్లిన మేయర్ ,కార్పొరేటర్లు బృఎందం అక్కడ మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. పట్టణపారిశుద్ధ్యం, వివిధ అభివృఎద్ధి పనుల అమలు తీరు తెన్నులు, అక్కడి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఇండోర్ మేయర్ పియిష్ మిత్ర భార్గవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.




కాప్రా,మేజర్ న్యూస్..జిహెచ్ఎంసీ కార్పోరేటర్ల స్టడీ టూర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మధ్యప్రదేశ్ ఇండోర్ ప్రాంతంలో మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండోర్ మేయర్ శ్రీభార్గవ్ తో కలిసి మున్సిపల్ కార్పోరేషన్ లో సమావేశం నిర్వహించారు. ఇండోర్ లో చెత్త సేకరణతో పాటు వారు అవలంబిస్తున్న పద్ధతులు,విధానాలను చర్చించారు. ఇండోర్ నగరం స్వచ్ఛతలో ప్రథమ స్థానం నిలిచి ఏడు సార్లు జాతీయ అవార్డులను గెలుచుకున్న సందర్భంగా స్వచ్ఛత సాధించే అంశాలపై అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి,కార్పోరేటర్లు పాల్గొన్నారు.

## జలమండలి ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య శిబిరం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : జలమండలి ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ శిబిరాన్ని ఈడీ మయాంక్ మిట్టల్ ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హెల్త్ క్యాంపులో.. బీపీ, షుగర్, ఈసీజీ, బోన్ మినరల్ డెస్టినీ, ఆప్తమాలజీ స్క్రీనింగ్, డెంటల్, కొలెస్ట్రాల్ తదితర పరీక్షలు నిర్వహించారు. ప్రధాన కార్యాలయంలో పనిచేసే దాదాపు 200 మంది ఉద్యోగులు ఈ శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు.



# దృష్టి లోపంపై అలసత్వం తగదు

**- డీఆర్, డీఎంఈ, ఎన్ఏఎండీ వంటి రెటీనా పరిస్థితులతో ప్రమాదం - రెటీనా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి - 90 శాతం అంధత్వం నివారించదగినది**



హైదరాబాద్, మేజర్ న్యూస్: దృష్టి లోపంపై అలసత్వం తగదని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, అనంత్ బాజాజ్ రెటినా ఇన్స్టిట్యూట్ నెట్వర్క్ డైరెక్టర్ డాక్టర్ రాజా నారాయణన్ తెలిపారు. ప్రపంచ రెటీనా దినోత్సవాన్ని పురస్కరించుకొని బంజారాహిల్స్ లోని పార్క్ హయత్లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎంఈ, ఎన్ఏఎండీ అనేవి దృష్టికి లోపాన్ని కలిగించే వ్యాధులు అన్నారు. వీటికి సరైన సమయంలో నిర్ధారణ, చికిత్స అవసరమన్నారు. సమయానికి గుర్తించడంతో ప్రత్యేకమైన ఇంజెక్షన్లతో చికిత్స చేసి చూపును కాపాడవచ్చన్నారు. కంటి చూపును కోల్పోతే అది రోగులకు మాత్రమే కాకుండా.. ఆయా కుటుంబాలకు తీవ్రమైన భావోద్వేగ, సామాజిక, ఆర్థిక భారాన్ని సృష్టిస్తుందని తెలిపారు. మందులు, పరికరాల్లో నూతన ఆవిష్కరణలతో డీఎంఈ, ఎన్ఏఎండీ వంటి రెటినల్ వ్యాధుల చికిత్సలో సవాళ్లను అధిగమించవచ్చన్నారు. 20 మిలియన్ల మంది ప్రజలు ఎన్ఏఎండీతో జీవిస్తున్నారన్నారు. ఇది 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో దృష్టి లోపానికి ప్రధాన కారణం అన్నారు. ప్రపంచంలోని అంధుల జనాభాలో 1/3వ వంతు భారతదేశంలో ఉందన్నారు. 11 మిలియన్ల పైగా రెటీనాతో ప్రభావితమయ్యారని తెలిపారు. 3.88 మిలియన్ల మంది డీఎంఈ, ఎన్ఏఎండీతో బాధపడుతున్నారని చెప్పారు. భారతదేశంలో అంధత్వానికి రెటీనా రుగ్మతలు 4.7 శాతం (2010) నుంచి 8 శాతానికి (2019) పెరిగిందన్నారు. 100 మిలియన్ల పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులు, వృద్ధాప్య జనాభా ఉన్నందున.. భారతదేశంలో రెటీనా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ స్మిత్ కనూరి సంతమ్మ సెంటర్ ఫర్ విట్రియో డిసిజెస్ హెడ్ డాక్టర్ ముదిత్ త్యాగి మాట్లాడుతూ భారతదేశంలో రెటినల్ వ్యాధులు పదకొండు మిలియన్ల మేర ఉన్నాయన్నారు. అయితే, మౌలిక వసతులు, వైద్యుల కొరత ఉందన్నారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి వ్యవస్థాపక సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇది దృష్టిని కోల్పోయేలా చేస్తుందన్నారు. భారతదేశంలో అంధత్వానికి కారణమయ్యే రెటీనా రుగ్మతలు గత దశాబ్దంలో అధికంగా పెరుగుదల ఉందన్నారు. జనాభా పెరుగుతున్న కొద్దీ, వయసు పెరిగే కొద్దీ ఈ సంఖ్యలు పెరుగుతూనే ఉంటాయన్నారు. శిక్షణ పొందిన రెటీనా నిపుణుల కొరత ఉందన్నారు. భారతదేశంలో నేత్ర వైద్య నిపుణులు 80 శాతం మంది మాత్రమే రెటీనాలో ప్రత్యేకత కలిగి ఉన్నారన్నారు. అది కూడా టైర్ 1 నగరాల్లో మాత్రమే ఉన్నారని చెప్పారు. ప్రజలకు దృష్టి లోపంపై అవగాహన ఉండాలన్నారు.

## మంథన్ పాఠశాల విద్యార్థులు 'ప్రాజెక్ట్ గో కురిన్'తో పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: మంథన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 'ప్రాజెక్ట్ గో కురిన్'తో పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు వేశారు. ఐఎస్పీ చేంజ్ మేకర్స్ ప్రోగ్రామ్లో భాగంగా 9వ తరగతి ఐజీసీఎస్ఈలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు పేపర్ రీసైక్లింగ్, సస్టైనబిలిటీపై దృష్టి సారించారు. పాఠశాలలో ఉన్న కాగితపు వ్యర్థాలను తగ్గించడంలో భాగంగా రీసైకిల్ ద్వారా వస్తువులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా గౌలిదొడ్డిలో ఉన్న కేశవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల కోసం విరాళాల డ్రైవ్, వర్క్షాప్ నిర్వహించారు. విద్యార్థులు కాగితపు వ్యర్థాలు సేకరించి.. వాటిని ముక్కలు చేసి గుజ్జుగా మార్చారు. ఆ గుజ్జు తర్వాత కాగితంగా రూపాంతరం చెందింది. ఈ కాగితం బొమ్మలు, శిల్పాలు, అలంకార వస్తువులు తయారు చేయడానికి మూల పదార్థంగా పని చేసింది. ఈ బొమ్మలను కేశవ్ నగర్ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ వర్క్షాప్లో పేపర్ రీసైక్లింగ్ కళను పిల్లలకు నేర్పించారు. 'పేపర్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం బాగుంది. చిన్న చిన్న విరాళాలు కూడా పర్యావరణానికి ఎలా ఉపయోగపడతాయో? తెలుసుకున్నాం. రీసైకిల్ చేసిన మెటీరియల్తో బొమ్మలు తయారు చేయడం, అంగన్వాడీ పిల్లలు వాటిని అందుకోవడం చూసిన ఆనందం మాటల్లో చెప్పలేను. ఇది మరింత బాధ్యతగా, స్పృహతో ఉండాలని మాకు నేర్పింది' అని ఈ ప్రాజెక్టులో పాల్గొన్న ఒక విద్యార్థి తెలిపారు.



ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల అంకితభావం ప్రశంసనీయమన్నారు. సృజనాత్మకత, పర్యావరణంపై బాధ్యతను ప్రోత్సహించే అర్థవంతమైన ప్రాజెక్ట్లను మా విద్యార్థులు చేపట్టడం ఆనందదాయకం అన్నారు. 'ప్రాజెక్ట్ గో కురిన్' కింద విద్యార్థులు చేసిన ఈ పని సానుకూల మార్పును సృష్టిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. పచ్చదనం, స్థిరమైన ప్రపంచానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## దేశంలోనే మొదటి ఇంటిలిజెంట్ సి వి డబ్ల్యూ ఎం జి విండ్సర్ కారు ఆవిష్కరణ

**-తెలంగాణలోని ఆటోమొబైల్ ఔత్సాహికులు కోసం ప్రారంభించిన ఏ ఎస్ డబ్ల్యూ ఎం డి మోటార్ ఇండియా -అద్భుతమైన ఇండస్ట్రీ సెగ్మెంట్ పెస్ట్ ఫీచర్లు - మొదటి యజమానికి జీవితకాల బ్యాటరీ వాడండి - ఒక్క చార్జీపై 340 కిమీ**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఐ ఎస్ డబ్ల్యూ ఎం జి మోటార్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వినియోగదారుల కోసల రూ. 13,49,800 (ఎక్స్ షోరూమ్ )తో ప్రారంభమయ్యే ఎం జి విండ్సరను విడుదల చేసింది. ఎల్బీనగర్ లోని పి పి ఎస్ మోబార్ పోరూమ్ వేదికగా బుధవారం ఈ మోడలను ఆవిష్కరించింది. భారతదేశపు మొదటి ఇంటెలిజెంట్ సి బి వి సెడాన్ సౌలభ్యాన్ని, ఎస్ యు వి యొక్క విస్తీర్ణాన్ని సమ్మిళితం చేసి వినియోగదారులకు విలాసమంతమైన బిజినెస్ క్లాస అనుభవా అందిస్తుంది. ఎం జి మోటార్ పి పి5 మోటార్స్ అధికారుల సమకంలో జాతీయ దక్షిణాసియా టిబుల్ తన్నిప్ ఛాంపియన్ సైనా జైస్వాటి ఈ సరికొత్త వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యూచరిస్టిక ఏరోడైనమికి డిజైన్, విశాలమైన లగ్జర్ ఇంటీరియర్స్. అధునాతన భద్రత వ్యవస్థ, స్మార్ట్ కనెక్టివిటీ, సౌకర్యవంతమైన డ్రైవింగ్ తదితర హైటికి పీచర్లతో ఈ జి యు వి మాడల్ రూపొందించడబడిందన్నారు.అంతేకాకుండా అదనంగా మొదటి యజమానికి బ్యాటరీపై జీవితకాల వారంటీ, మూడు సంవత్సరాల తర్వాత 60% టైబ్యాక్ హామ్ కంపెనీ సౌలభ్యం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జే ఎస్ డబ్ల్యూ ఎం జి మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతిందర్ సింగ్ బజార్ మాట్లాడుతూ. ఎం జి విండ్సర్ ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, అనువైన ధరలతో వినియోగదారులను ఈవీ (ఎలక్ట్రికి నావానాలు) జీవనశైలికి అప్గ్రేడ్ అవ్వడానికి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇది ఎలక్ట్రిక్ వాహనాలను స్వీకరించడానికి మరింత సమర్థవంతమైన కస్టమర్లకు మద్దతునిస్తుందని పర్యావరణహితమైన దేవిష్యత్తుకు అద్భుతమైన మార్గాన్ని బాటలు వేస్తుందన్నారు.అనంతరం పి పి ఎస్ మోటార్స మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వ మాట్లాడుతూ.., "సిడాన్ సౌలభ్యం, ఎస్ యు వి విస్తీర్ణాన్ని సమ్మిళితం చేసిన దేశంలోని మొదటి ఇంటెలిజెంట్ సి యు వి ఎం జి విండ్సర్ కారునును విడుదల చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నాడు.

# గృహ రుణాలపై దృష్టి సారించాం

**- పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : గృహ రుణాలపై గట్టిగా దృష్టి పెట్టామని పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా తెలిపారు. ఈ రుణాల పంపిణీలో యాభై శాతం వాటా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. గృహ రుణాలు, ఇతర సురక్షిత రుణ ఉత్పత్తులను స్కేలింగ్ చేయడంపై దృష్టి సారించామన్నారు. గృహ రుణాలు, ఆస్తిపై రుణం గత ఆర్థిక సంవత్సరం వరకు పైసాబజార్ ద్వారా 13 నుంచి 15 శాతం అందించామని తెలిపారు. పైసాబజార్ అంతర్గత అంచనాల ప్రకారం.. గృహ రుణాలు, ఆస్తిపై రుణాలు భారీ మార్కెట్ను కలిగి ఉన్నాయన్నారు. వార్షిక ప్రాతిపదికన దాదాపు రూ.14 లక్షల కోట్లు పంపిణీ చేయబడతున్నాయని తెలిపారు. భారతదేశం వినియోగదారుల క్రెడిట్ మార్కెట్ దీర్ఘకాలిక వృద్ధికి అనుకూలంగా ఉన్నాయన్నారు. అసురక్షిత క్రెడిట్ మా వృద్ధికి వెన్నెముకగా కొనసాగుతుందన్నారు. సురక్షిత రుణాలను, ముఖ్యంగా గృహ రుణాలను మరింత లోతుగా స్కేల్ చేయడానికి ఉన్న పెద్ద అవకాశంగా గుర్తించామని తెలిపారు. గృహ రుణాలు ఒక కేటగిరీగా ఎక్కువగా ఆఫ్లైన్లో నడిచేవి కాబట్టి మా దృష్టి ఎక్కువగా పంపిణీ సామర్థ్యాలను పెంపొందించడంపైనే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సెక్యూర్డ్ లోన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సాహిల్ అరోరా మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో వినియోగదారుల కోసం ఎండ్-టు-ఎండ్ సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వినియోగదారులు ఉన్న చోట మా ఉనికిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మా వృద్ధి వ్యూహంలో కీలకమైన భాగం బ్యాంకులు, హెచ్ఎఫ్సీలతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం అన్నారు. హోమ్ లోన్, ప్రాపర్టీపై లోన్ ఎక్కువగా ఆఫ్లైన్ వ్యాపారాలుగా కొనసాగుతున్నాయని, రాబోయే రెండేళ్లలో ఈ ప్రక్రియలోని కొన్ని భాగాలను డిజిటలైజ్ చేయడానికి భాగస్వాములతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు.

## హోమియోపతిలో ' హీలింగ్ ఏంజెల్ డా.ఎన్.ఎం.జయసూర్య

**డా.జి.దుర్గాప్రసాద్ రావు ,**

**హైదరాబాద్**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : డా.ఎన్.ఎం. జయసూర్య , ఎండి, ప్రఖ్యాత హోమియో వైద్యుడే కాకుండా – ఆర్థిక, రాజకీయ,పాత్రికేయ, సోషలిస్ట్ , కార్మిక నాయకుడిగా సమాజ సేవ లో పరిపూర్ణత కలిగిన మహోన్నత వ్యక్తి.మెదక్ నుండి మొదటి లోక్సభలో పార్లమెంటే రియన్ గా, హోమియోపతి వైద్యానికి మొదట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తరువాత దేశవ్యాప్తంగా అధికారిక గుర్తింపు తేవడంలో భారత ప్రభుత్వాన్ని ప్రభావితం చేసిన ప్రముఖుల్లో డా. జయసూర్య ఒకరు.



అతను గొప్ప దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి. రాజకీయాల పట్ల అపారమైన ఆసక్తిని , అవకాశాలను కలిగి ఉన్నప్పటికీ, అనారోగ్యంతో ఉన్న మానవాళి కి సేవలందించే కర్తవ్యం అతని ముందున్నందున వైద్య సేవనే ఎంచుకున్నాడు. అల్లోపతి ఎండి (పాథాలజి) లో నిష్ణాతుడైనప్పటికీ , హోమియో వైద్య సిద్ధాంతాలకు బద్ధుడై ఎన్నో హోప్ లెస్ కేసులను నయం చేశాడు. అంతిమ పిలుపు ! 'మృత్యువు రోగి తలుపు తట్టినప్పుడు, తెలివైన వైద్యుడు కూడా మూరు?డు అవుతాడు' అనే సామెత డా. జయసూర్య విషయంలో నిజమైంది. అతని కాలుపై ఉన్న కురుపును హరించడానికి కోత పెట్టి చికిత్స అందించిన వైద్యుల అనాలోచిత నిర్ణయం అతని జీవితాన్ని ముగించింది. చివరగా అతను తన పెదవులపై ' ఎకోనైట్ ' అనే పదాలతో మరణించడం , మరణావస్థలో కూడా హోమియోపతి పై అతనికున్న విశ్వాసాన్ని తెలియజేస్తుంది.

నివాళి : డా.జయసూర్య హోమియోపతి మెటీరియా మెడికా లో పండితుడు. ఎంతో మంది హోమియో వైద్యులకు శిక్షణ ఇచ్చాడు. హోమియోపతిలో అతనికి రాక్ లాంటి విశ్వాసం ఉండేది. 26 సెప్టెంబర్ , 'డా. జయసూర్య జన్మదినోత్సవం' సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన జయంతి స్మారక ఉపన్యాసాన్ని 29 న ( ఆదివారం) సాయంత్రం 4:30 గంటలకు, హెచ్ఎంఏటీ , జూపల్లి బాలమ్మ ఆడిటోరియం, స్ట్రీట్ నెంబర్ 1, హిమాయత్ నగర్ లో నిర్వహిస్తున్నట్లు హెచ్.ఎం.ఎ .టి అధ్యక్షుడు డా.కె. గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి , డా. జి. దుర్గాప్రసాద్ రావు తెలియజేసారు. డా. జయసూర్య వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడమే కాకుండా ఆయన ఆశ యాలకు అనుగుణంగా వైద్య సేవలు అందించడమే ఆ గొప్ప ఆత్మకు మనం అర్పించే నిజమైన నివాళి అని నిర్వాహకులు తెలిపారు !



# టెంట్, కుర్చీలు వితరణ



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గూడెం గ్రామనికి చెందిన కీ.శే.లు మోదుంపెల్లి మల్లయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు రాజు,సంపత్ కుమార్ బుధవారం గూడెం అంబేద్కర్ యువజన సంఘానికి టెంట్,20 కుర్చీలను వితరణ చేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దారికి సీసీ రోడ్డు వేయండి

### జిల్లా కలెక్టర్ కు రమేష్ గౌడ్ వినతి



మునిపల్లి, మేజర్ న్యూస్ : మునిపల్లి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో కలిసి, మునిపల్లి గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సిసి రోడ్డు వేయాలని, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ మునిపల్లి లో 72 ఇండ్ల డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేయడం జరిగిందని, ఈ ఇండ్లను పంపిణీ చేసి, రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ఆ ఇండ్లకు వెళ్లడానికి సిసి రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికలకు ముందు సిసి రోడ్లు వేస్తామని శంకుస్థాపనలు చేసిన నేటికీ వేయలేదని వర్షం పడితే ఇండ్లకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని, ఇండ్లను కూడా కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా నిర్మించాడని, వర్షం పడితే పైన ఉన్న స్లాబ్ పై నీళు అలాగేనిలబడుతున్నాయని, ఇలాగైతే ఇండ్లు తొందరగా పాడయ్యే ప్రమాదం ఉందని వెంటనే సదరు కాంట్రాక్టర్ పై చర్య తీసుకుని స్లాబ్లపై నీళ్లు నిలబడకుండా చేయాలని, డ్రైనేజీ నిర్మించి ప్రజలు ఆరోగ్యాలను కాపాడాలని ఆయన కలెక్టర్ ను కోరారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ రేపు డబల్ బెడ్ రూమ్ కాంట్రాక్టర్స్ తో అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తగిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం మండల పరిధిలోని బుదేరా పాఠశాల, కళాశాల ను జిల్లా కలెక్టర్ఈ సందర్శించడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడిన అనంతరం కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నగేష్ గోపాల్ నర్సింలు రాజేందర్ , నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వరద నివారణ చర్యలేవి

- హడా విడి చేశారు మరిచారు.
- అబాసుపాలైన ప్రజావాణి దరఖాస్తు.
- బిక్కు బిక్కు మంటూ ప్రజలు.
- కునుకు లేని రాత్రులు గడుపుతున్న వైనం.
- వస్తారు చూస్తారు వెళ్తారు
- నివేదికలు పంపాము మేమేం చేస్తాం.
- ప్రజల అవేదన అరణ్య రోదన.



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శివాజీ నుండి హై స్కూల్ కు వెళ్ళే రహదారి కి ఇరువైపులా ఉన్న ఇండ్ల లోకి వర్షం నీరు వచ్చిచేరడంతో అనారోగ్యానికి గురవుతున్నాము, ఇండ్లలోని వస్తువులు,వంట సామాగ్రి తడిసి ముద్దవుతుందంటూ కాలనీ వాసులు సుమారు 100 కుటుంబాల ప్రజలం అనేక ఇబ్బందులకు గురవుతున్నామంటూ 2 ఫిబ్రవరి 24 న గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ కి దరఖాస్తు పెట్టినా పట్టించుకున్న నాథుడే లేడు.స్పెషల్ ఆఫీసర్ పట్టించుకోవడం లేదంటూ 24 జూన్ 2024 న ప్రజావాణిలో దరఖాస్తు పెట్టినా సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడం వల్ల 1ఆగస్టు24 న కురిసిన భారీ వర్షాలతో ఇండ్లలోకి వర్షం నీరు రావడంతో నివాసాల ప్రజల బాధలు వర్ణనాతీతం.రాత్రి పూట నిద్రలేక ,వంట సామాగ్రి తోపాటు ఇంటిలోని బట్టలు తడిసి ముద్ద కావడంతో దిక్కుతోచని స్థితిలో బిక్కు బిక్కు మంటూ గడిపారు.భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక అధికారులు అందుబాటులో ఉండాలనీ ఆదేశించడం తో ఏండిఓ, పంచాయితీ కార్యదర్శి స్వయాన పర్యవేక్షించి ఉన్నతాధికారులకు తెలపడం తో డి యల్ పి ఓ గ్రామ పంచాయితీ కార్యాలయంలో వరద బాధితుల తో మాట్లాడిన అనంతరం బాధిత ఇండ్ల లోకి వెళ్లి చూసిన నాటి నుండి ఇప్పటి వరకు మళ్ళీ సమస్యను పట్టించుకున్న దిక్కేలేరు.కాలనీ వాసులు స్థానిక ఎమ్మెల్యే కు చెప్పినా ఫలితం లేదంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల అవేదన అరణ్య రోదనగా ఉందనే చర్చలు సాగుతున్నాయి. ప్రజల సమస్యల పరిష్కారానికై నిర్వహిస్తున్న ప్రజావాణి కూడా అబాసుపాలవుతుందనే అభిప్రాయాలు ఉన్నాయి.ప్రజా వాణి లో దరఖాస్తు ఇచ్చినా కార్యరూపం దాల్చలేక పోవడం వల్ల ప్రభుత్వ యంత్రాంగం పైన ప్రజల విశ్వాసం పోతుందనే చర్చ సాగుతోంది. క్షేత్ర స్థాయి అధికారులను ప్రశ్నిస్తే మేమేం చేస్తాం ఉన్నతాధికారులకు నివేదికలు పంపించడం జరుగింది ఇప్పటికే లక్షలకు లక్షలు అప్పులు తెచ్చి పనులు చేయిస్తున్నాం మేమేం చేస్తాం అంటూ దాటవేయడం విడ్డూరం.ఇప్పటికైనా పరిస్థితి చేజారక ముందే స్థానిక ఎమ్మెల్యే తో పాటు అదికారులు స్పందించి వరద నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# వరి మరియు పత్తి పంటల పరిశీలన



కొండపాక మేజర్ న్యూస్ : మండలంలోని కొండపాక మర్పడగ గ్రామాలలో గజ్వేల్ ఏ డి ఏ ఎల్ బాబు మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ తో కలిసి మంగళవారం వివిధ రైతులకు సంబంధించిన ప్రతి మరియు వరి పంటలను పరిశీలించారు. ఆగస్టు నెలాఖరు మరియు సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలకు చీడపీడల బెడద పెరుగుతున్నట్టు గమనించి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులుకు కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు 13:0:45 వేసుకోవాలని అలాగే పత్తిలో రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఉండటంతో వాటికి ఇమిడాక్లోపెడ్ 80 మెల్ ఎకరానికి డిఫెంతిరోన్ 250 గ్రాములు ఎకరానికి వేసుకోవాలని సూచించారు. అలాగే వారిలో ఆశించే వరి కంకి నల్లికి ఓవరాన్ 100 %ఎత్రీ% ఎకరానికి వాడాలని సూచించారు వీరితో వ్యవసాయ విస్తరణ అధికారి మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం : ప్రిన్సిపల్ రవీంద్ర



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రభుత్వ మెడికల్ కళాశాల మెదక్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర తెలిపారు.బుధవారం మెదక్ వైద్య కళాశాల తరగతులకు సంబంధించి ప్రిన్సిపల్ రవీంద్ర మాట్లాడుతూ 2వ రౌండ్ నేషనల్ పూల్ కౌన్సెలింగ్లో 07 మంది విద్యార్థులకు గాను 4 మంది విద్యార్థులు జిఎంసి మెదక్లో , ఇద్దరు కేరళ నుండి, ఒకరు హర్యానా మరియు రాజస్థాన్ నుండి రావడం జరిగింది అన్నారు.కళాశాలకు కావలసిన అన్ని ఫ్యాకల్టీ లను రాష్ట్ర ప్రభుత్వం.నియమిస్తుందన్నారునిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మెదక్ ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరపున సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించుకునేలాగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి పరశు రాముడు 40 సంవత్సరాలు వ్యక్తి మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు వివరాలు గ్రామానికి చెందిన పరశురాములు డ్రైవర్ గా పనిచేస్తూ జీవనోపాధి గడిపేవాడని తెలిపారు గత 20 రోజుల క్రితము మద్యం తాగి వచ్చి భార్య వానిని కొట్టడంతో ఆమె తన పుట్టింటికి జప్తి నాచారం మృతుడు ఈనెల 21వ తేదీన తన వ్యవసాయ భాయి వద్ద పూల మందు తాగడంతో అతనిని చికిత్స నిమిత్తము సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు భార్య వాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు అతనికి ముగ్గురు కుమారులు తల్లి భార్య ఉన్నారు

## చికిత్స పొందుతూ మహిళా మృతి



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన స్ర్తీలు మహేశ్వరి 40 సంవత్సరాలు అనే మహిళ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు మహేశ్వరి ఈనెల 19వ తేదీన జ్వరం రావడంతో దుద్దెడ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ ఆంజనేయులు దగ్గరికి తీసుకువెళ్లారు అతను ప్రథమ చికిత్స నిర్వహించి సిద్దిపేటకు తీసుకువెళ్లాలని సూచించినట్లు తెలిపారు కుటుంబ సభ్యులు సిద్దిపేటలోని మెడికేర్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడనుండి ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స నిర్వహిస్తుండగా సోమవారం రాత్రి మృతి చెందినట్లు మృతురాలి భర్త తేలు నరసింహులు తెలిపినట్లు తెలిపారు నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం మృతురాలి సేవము కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు